నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 1 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 1, 2023
BHADRADRI KOTHAGUDEM



ఇల్లెందులో సీఎం సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీలు వద్దిరాజు రవి చంద్ర, మాలోత్ కవిత, మహబూబాబాద్ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ



# నేడు ఉమ్మడి జిల్లాకు
# గులాబీ బాస్

- సత్తుపల్లి, ఇల్లెందు నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ బహిరంగ సభలు
- ప్రజా ఆశీర్వాద సభల్లో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి
- రెండు సభల ఏర్పాట్లు పూర్తి
- స్వచ్ఛందంగా తరలేందుకు సిద్ధమైన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు
- గులాబీమయమైన సభా ప్రాంగణాలు

8వ పేజీలో



సీఎం బహిరంగ సభా వేదికను పరిశీలిస్తున్న ఎంపీ బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే సండ్ర

బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు రానున్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు నియోజకవర్గంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరులో, మధ్యాహ్నం 2 గంటలకు ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య, ఇల్లెందు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్‌కు మద్దతుగా గులాబీ బాస్ ప్రసంగించనున్నారు. సభల నిర్వహణ ఏర్పాట్లు పూర్తికాగా.. భారీగా జనసమీకరణ చేయనున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమయ్యారు. కల్లూరులో సభా ఏర్పాట్లను సత్తుపల్లి అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీ తాతా మధు, ఎంపీ బండి పార్థసారథిరెడ్డి పరిశీలించారు. ఇల్లెందులో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, కవిత, ఇల్లెందు అభ్యర్థి హరిప్రియ సభా ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం రాక సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తోరణాలు, ఫ్లెక్సీలు, కటౌట్లతో ఆయా ప్రాంతాలు గులాబీమయమయ్యాయి.

- ఖమ్మం, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

## బొగ్గుట్ట.. అభివృద్ధికి అడ్డా

4వ పేజీలో


